

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం
శనివారం 07 ఫిబ్రవరి 2026
I



# ఎట్టకేలకు చిక్కిన పెద్దపులి

**సీతానగరం, ఫిబ్రవరి 06, (ప్రభాత వార్త):** గత వారం రోజులుగా జిల్లా వాసులను హడలెత్తించిన పెద్దపులి ఎట్టకేలకు చిక్కింది. జిల్లాలోని పలు మండలాల్లో సంచరిస్తూ, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్దపులిని రాయవరం మండలం కూర్మాపురం శివార్లలో అటవీశాఖ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. అత్యంత జాగ్రత్తగా, శాస్త్రీయ పద్ధతుల్లో పులిని పట్టుకున్న పూణే రెస్క్యూ బృందాన్ని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రత్యేకంగా అభినందించారు.

**ఆపరేషన్ సాగిందిలా..**

శుక్రవారం రాత్రి పులిని ట్రాంక్విలైజ్ (మత్తుమందు) చేసిన తర్వాత, అది కొంతదూరం పొలాల వైపు పరుగెత్తింది. అటవీశాఖ బృందాలు అప్రమత్తంగా వెంబడించి, ఎటువంటి ప్రమాదం జరగకుండా పులి స్పృహ కోల్పోయిన వెంటనే రెస్క్యూ బృందాలు భద్రతా చర్యలు చేపట్టాయి.

**టెన్షన్.. టెన్షన్..**

పులి సంచారం జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. తొలుత సీతానగరం మండలంలోని చినకొండేపూడి -- పెదకొండేపూడి పంట పొలాల్లో పులి పాదముద్రలను గుర్తించిన రైతులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అవి పెద్దపులి పాదముద్రలేనని అధికారులు నిర్ధారించడంతో కలకలం మొదలైంది. ఆపై రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని తొర్రేడు వద్ద మూడు పశువులను చంపేసింది. అక్కడి నుంచి రాజానగరం మండలం రఘునాథపురం, భూపాలపట్నం, జీ.ఎర్రంపాలెం గ్రామాలలో పశువులపై దాడి చేసింది. చివరకు రాయవరం మండలం కూర్మాపురంలో అటవీశాఖ అధికారులు శాస్త్రీయ పద్ధతిలో పులిని పట్టుకున్నారు. సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**సమిష్టి కృషితో విజయం :**

అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఈ ఆపరేషన్ విజయవంతమైందని జిల్లా అటవీ అధికారి బి. ప్రభాకర రావు తెలిపారు. పూణే రెస్క్యూ బృందంతో పాటు వైజాగ్ జూ వెటర్నరీ డాక్టర్లు ఫణీంద్ర, భాను కీలక పాత్ర పోషించారన్నారు. సీసీఎఫ్ చౌరవతో పూణే బృందాన్ని రప్పించడం వల్ల ఆపరేషన్ సులువైందని, అటవీశాఖ టీమ్ లీడర్ దావీద్ సహా సిబ్బంది అహర్నిశలు శ్రమించారని ఆయన పేర్కొన్నారు. పట్టుబడిన పులిని సురక్షితంగా రాజమహేంద్రవరం తరలిస్తున్నట్లు వెల్లడించారు.



# పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమంతో తిరుమలకు పాదయాత్ర -తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 6(ప్రభాతవార్త):** ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం అనే నినాదంతో రాజమండ్రి నుండి తిరుమలకు పాదయాత్ర చేస్తున్నామని సామాజిక సేవకురాలు వనజ అన్నారు. శుక్రవారం రాజమండ్రి రూరల్ కాతేరులోని శ్యామలాంబ గుడి వద్ద నుండి తిరుమలకు బయలుదేరిన పాదయాత్రను తిరుమల విద్యా సంస్థల చైర్మెన్ నున్న తిరుమలరావు ప్రారంబించారు. అనంతరం తిరుమలరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమస్య అనేది నేడు ఒక అంతర్జాతీయ సమస్య అని అది ఒక ప్రాంతానికో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో మాత్రమే పరిమితం కాదని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. సామాజిక కార్యకర్త వనజ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం పేరిట ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని అందులో భాగంగానే ఈ పాదయాత్రని మొదలు పెట్టారని అన్నారు. సామాజిక కార్యకర్త వనజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకని తగ్గించే అన్నదానాలలో వేడుకలలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు,అరటి ఆకులు,విస్తరాకులు ఉపయో గించి సకల జీవరాశుల ఆరోగ్యాన్ని భూమాత ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వాడిన ప్లాస్టిక్ను పక్కనపెట్టి పొడి చెత్తగా పారిశుధ్య కార్మికులకు అందజేసి పునరుత్పత్తి వినియోగానికి సహకరించాలని క్రిమిసంహారిక మందులు వాడకుండా పండించిన రైతులు ఉత్పత్తులు కొనుగోలు చేసి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రలో గారపాటి వనజ, గారపాటి విజేత, నీరుకొండ అనిత, ముళ్ళపూడి శేషకుమారి, ముళ్ళపూడి చిట్టి, కాట్రగడ్డ ఉమాదేవి పాల్గొంటారని ఈ పాదయాత్రలో దారి పొడవు ఉన్న గ్రామాలలో ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను పర్యావరణానికి జరిగే నష్టాలను వివరిస్తామని అన్నారు. దీని వల్ల కొంతమందికైనా చైతన్యం వస్తుందని తెలిపారు. రాజమండ్రి నుండి తిరుపతి వరకు పాదయాత్ర చేస్తూ ఆ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరికి అవగాహన కల్పిస్తూ ముందుకు సాగిపోతామని తెలిపారు. తదనంతరం ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. అతిధులు అందరూ ఒక్కొక్క మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నున్న కృష్ణ, గంగిన హనుమంతరావు, గంగిన జాహ్నవి, మద్దిపట్ల రాజు, మద్దిపట్ల చిన్ని,కాతేరు యూత్ సభ్యులు కాతేరు గ్రామ పెద్దలు నాయకులు సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# శిల్పకళ లోనే కాదు నటనలోను జీవిస్తున్న రాజ్ కుమార్

**"పితాపురంలో..... అలా మొదలైంది" సినిమాతో తెరంగేట్రం**





**కొత్తపేట, ఫిబ్రవరి 6(ప్రభాతవార్త)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత శిల్పి రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పి ఆచార్య కళా రత్న డాక్టర్ దేవగుప్తాపు రాజ్ కుమార్ ఉడయార్ గతంలో ఉగాది పురస్కారం కళా రత్న ఆచార్య అవార్డులు అందుకున్నారు దేశంలోని నాయకులు ప్రభుత్వాధినేతలు అందరి చేత ప్రశంసలు అందుకుని అవార్డులు అందుకున్నారు సజీవ శిల్పిగా ఆయన శిల్పచాతుర్యానికి ఎవరైనా ముగ్దులు కావాల్సిందే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకుమార్ శిల్ప చాతుర్యానికి ముగ్దులై ఆయనను రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పిగా నియమించారు తన తండ్రి పేరిట శిల్పసాలను సాంస్కృతిక సంస్థలను స్థాపించి అనేక కార్యక్రమాలు చేపట్టారు నాటిక నాటక నృత్య ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించి ప్రజ్ఞ కనపరిచిన కళాకారులకు బహుమతులు అందజేస్తూ కళలకు జీవం పోస్తూ చేయూతనందిస్తున్నారు అలాగే ప్రతి సంవత్సరం కొత్తపేటలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్యమేల అన్నట్లు ఏ అవార్డులైన ఆయన చేతుల్లో రూపుదిద్దుకుంటూ ఉన్న సజీవ శిల్ప కళ ముందు తక్కువే అనే చెప్పాలి భారతరత్న డాక్టర్ అంబేద్కర్ శ్రీకృష్ణదేవరాయలు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విశ్వ నట చక్రవర్తి ఎస్వీఆర్ అందాల నటుడు శోభన్ బాబు మధుర గాయకులు ఘంటసాల ఇలా ఒకటి ఏమిటి ఎందరో మహనీయుల వేల విగ్రహాలు రాజకుమార్ చేతిలో జీవం పోసుకుని దేశం నలుమూలల ఏర్పాటు చేయబడ్డాయి వివరాల్లోకి వస్తే రాజ్ కుమార్ ఆలోచన సినిమాలుపైకి మళ్ళింది ప్రేయసిరావే ఫేమ్ మహిష్ చంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న పితాపురంలో అలా మొదలైంది అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమై రాజ్ కుమార్ క్యారెక్టర్ రోల్ పోషిస్తున్నారు నటకిరీటి రాజేంద్రప్రసాద్ పృధ్వీరాజ్ కేదార్ శంకర్ సీనియర్ నటి అన్నపూర్ణ తదితర నటులు నటిస్తున్న ఈ చిత్రంలో రాజ్ కుమార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా నటిస్తున్నారు యువత ఏ విధంగా నడుచుకోవాలి దర్శకుడు సందేశ
కొత్తపేటకు పేరు తేవాలని ఆశిద్దాం

# జక్కంపూడి రాజా.. నోరు అదుపులో పెట్టుకో

**రజక మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు - -మాజీ ఎమ్మెల్యే జక్కంపూడికి రజక సంఘాల తీవ్ర హెచ్చరిక**



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 6, (ప్రభాత వార్త):** రాజానగరం మాజీ ఎమ్మెల్యే ,వైసీపీ నాయకుడు జక్కంపూడి రాజా
గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవిపై చేసిన అనుచిత వ్యాఖ్యల పై రాష్ట్ర రజక సాధికారిక కమిటీ మెంబర్, టీఎన్టీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాతపూడి రామకృష్ణ జక్కంపూడి నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రజక మహిళ అని కూడా చూడకుండా జుట్టు పట్టుకుని కొడతానంటూ జక్కంపూడి రాజా చేసిన వ్యాఖ్యలపై రజక సాధికారిక కమిటీ , రజక ఫెడరేషన్ నాయకులు నిప్పులు చెరిగారు. రాష్ట్ర రజక సాధికారిక కమిటీ మెంబర్ తాతపూడి రామకృష్ణ స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ వారసులమైన తమ జాతిని తక్కువ అంచనా వేయవద్దని హెచ్చరించారు. "ప్రతి ఇంట్లో శుభమైనా, అశుభమైనా మా పాత్ర ఉంటుంది. అలాంటి మా రజక జాతి మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మీ ఇళ్లను ముట్టడిస్తామని అంబటి రాంబాబు ద్యాన్సులు, ఆయన భాషను ప్రజలు గమనిస్తున్నారు. వెంటనే గల్లా మాధవికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. జక్కంపూడి రాజా, అంబటి రాంబాబులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని తాతపూడి హెచ్చరించారు . రజక ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఏవీడీ మెంటారావు మాట్లాడుతూ, జక్కంపూడి రాజా వ్యాఖ్యలు నాటి కురుక్షేత్రంలో దుర్యోధనుడి ప్రవర్తనను తలపిస్తున్నాయని మండిపడ్డారు. "మీ నాన్న జక్కంపూడి మోహన్ రావు , మీ అమ్మ సమాజంలో ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. అలాంటి గొప్ప తల్లిదండ్రులకు పుట్టి, ఒక మహిళపై ఇలాంటి నీచమైన పదజాలం వాడటం నీ అజ్ఞానానికి పరాకాష్ట అని నీవు రాజకీయాల్లో లేకుండా పోయే రోజులు దగ్గరపడ్డాయి" అని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలోరాజపూడి గంగరాజు, పాలేపు లోవరాజు, కుమిలి సత్యనారాయణ, రాజపూడి సత్యనారాయణ, గంగాడి రమణ, కలిదిండి సాయిబాబు, తాతపూడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన బషీర్ బీబీ ఉర్స్ ఉత్సవాలు

**దర్గా పునర్నిర్మాణానికి ప్రముఖ వైద్యులు జ్యోతుల శ్రీనివాస్ రూ. 10లక్షలు విరాళం**

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 6(ప్రభాతవార్త) :** మండలంలోని పొన్నాడలో వేంచేసి ఉన్న బషీర్ బీబీ (బంగారు పాప) 71వ ఉర్స్ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ముజావర్లు అమ్మవారికి గంధం పూసి ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. మూడు రోజులపాటు సాగే ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి ముస్లిం భక్తులు అధికంగా హాజరవుతారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు స్థానికంగా గుడారాలను ఏర్పాటు చేసుకుని పిల్లాపాపలతో అమ్మవారిని దర్శించుకుంటారు. ఆదివారం గందోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఉత్సవాలలో ఎటువంటి అపశృతులు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

**దర్గా పునర్నిర్మాణానికి రూ. 10 లక్షలు విరాళం**

ప్రసిద్ధి గాంచిన దర్గా పునర్నిర్మాణానికి కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు, సురక్షా ఆసుపత్రి అధినేత డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ రూ. 10 లక్షలు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దర్గాను దర్శించుకున్నారు. ముజావర్లు విజ్ఞప్తి మేరకు దర్గా పునర్నిర్మాణానికి సహకరిస్తానని ఇచ్చిన మాట ప్రకారం తన సొంత నిధులతో



పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు.

**నోరుజారారా? మాట తూలారా?**

పునర్నిర్మించిన దర్గా ప్రారంభోత్సవానికి విచ్చేసిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ప్రసాదం లడ్డు తయారీలో స్వచ్ఛమైన నెయ్యికి బదులు రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని వినియోగించారని వాడి వేడిగా మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పై మాట్లాడిన మాటలు చర్చ నీయంశంగా మారాయి. తన ప్రసంగంలో నోరు జారారా? మాట తూలి ఈ మాటలు అన్నారా? ఉద్దేశ్యపూర్వకంగా అన్నారా? అనుకుంటూ ఆశ్చర్యపోవడం అక్కడికి విచ్చేసిన వారు వంతయింది. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్, కొత్తపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రావు అక్షయ్, నాయకులు బాపన్న దొర, బండి దావీదు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సంక్షేమమే ప్రాధాన్యత.. ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా 'పోలీస్ గ్రీవెన్స్ సెల్' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వ్యక్తిగత,వృత్తిపరమైన సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. సిబ్బంది తమ బదిలీలు, సెలవులు, ఆరోగ్య సమస్యలు ఇతర సర్వీసు పరమైన ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను సావధానంగా విన్న ఎస్పీ, వాటిని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేలా, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష తులసి పూజ మహోత్సవం..



**ఆత్రేయపురం, ఫిబ్రవరి, 06,(ప్రభాత వార్త)** బదిలీల స్వామిగా పేరుగాంచిన ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి క్షేత్ర పాలుకుడైన శ్రీ గోపాల స్వామి వారికి లక్ష తులసి పూజామహోత్సవం అర్చకులు ఘనంగా నిర్వహించారు. తొలుత విశ్వక్సేన పూజ, పుణ్యాః వాచకం, మండపారాధన, కలశ పూజ, శ్రీ స్వామి వారికి పంచామృత అభిషేకం, అనంతరం బాలభోగం, తులసి పూజ, శాంతి హోమం, పూర్ణహుతి అనంతరం శాంతి కళ్యాణోత్సవం నిర్వహించారు. శ్రీ స్వామివారి అమ్మవార్లకు ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి దంపతులు,స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి లక్ష తులసి మహోత్సవంలో అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారులు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చేసారు. అలాగే హైదరాబాద్ చెందిన కొండకళ్ళ మోహన రెడ్డి, పద్మ, దంపతులు శ్రీ స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రూ.5,116/- వేలు విరాళంగా అందించారు. వారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం అందించగా ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదాలను అందజేశారు.

# వైభవంగా ప్రారంభమైన కోటి తులసి పత్రి పూజ

**జన హితం కోరుతూ లోక కళ్యాణార్థం**

**పూజలలో పాల్గొన్న దేవస్థానం ఈఓ, చైర్మన్**



**అన్నవరం (శంఖవరం) పిబ్రవరి - 6, ప్రభాతవార్త** సత్యదేవుని సన్నిధిలో కోటి తులసి పూజలు మాఘ బహుళ పంచమి, శుక్రవారము ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోక కళ్యాణార్థం, జన హితం కోరుతూ, భారతదేశం సస్యశ్యామలంగా, పాడిపంటలు సమృద్ధిగా ఉండుటకు, పుత్ర, పౌత్రాభివృద్ధి, ప్రజలంతా సుఖః సంతోషాలతో జీవించాలన్న సత్సంకల్పంతో కోటి తులసి పత్రి పూజా దివ్యక్రతువు ప్రారంభించారు. ఈసందర్భంగా స్వామి వారి వార్షిక కళ్యాణ వేధికను వివిధ రకాల పుష్పములతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వేధికపైగల ప్రత్యేక సింహాసనం మీద స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను ఆశీనులు గావించి ఋత్విక బృందం వైధిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 7.30లకు గణపతిపూజ, పుణ్యాహావచనం, ఋత్విగ్వరుణలు, మంటపారాధన, కలశస్థాపనతో 60 మంది ఋత్వికులు ఈ మహాక్రతువుకు శ్రీకారం చుట్టారు. కోటి తులసి పత్రి ప్రారంభ పూజలలో ఈఓ వేంద్ర త్రినాధరావు దంపతులు, చైర్మన్ ఐవి రోహిత్



పాల్గొని స్వామి, అమ్మవారికి ఫల, పుష్పములు సమర్పించి అత్యంత నియమ, నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పది రోజులపాటు జరిగే కోటి తులసి పత్రి పూజలు ప్రతీరోజూ ఉదయం 8 గంటల నుండి 11.30 వరకూ, తిరిగి మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.30 వరకూ నిర్వహిస్తారు. పూజల యందు ప్రతి రోజూ ఉదయం లింగార్చన, సూర్యనమస్కారములు, వేదపారాయణ కార్యక్రమాలు జరుగుతాయి. ప్రతి రోజూ రాత్రి గం.7.00లకు నుండి మహా నివేదన, నీరాజన మంత్ర పుష్పములు, కైవారములు, చతుర్వేద స్వస్తి, ప్రసాద వితరణ కార్యక్రమాలు కోటి తులసి పూజలు జరుగు ప్రదేశము నందు చేపట్టారు. ఈ బృహత్తర కార్యక్రమములో తొలి రోజు అత్యధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు, ఆస్థాన వేధ పండితులు, ఆలయ అర్చకులు, వ్రతపురోహితులు, స్వామివారి సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు

# మెరుగైన వైద్య సేవలందించాలి.. ఎంపీపీ దొమ్మేటి..



**అంబాజీపేట,ఫిబ్రవరి 6, (ప్రభాతవార్త):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలందించాలని మండల పరిషత్ అధ్యక్షులు, పీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి టి.దివ్యశ్రీ అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య సేవలందించేలా ఎఎన్ఎం, ఆశాలకు సూచించాలన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ పక్కనే ఆస్పత్రిని నిర్మించేందుకు అడ్డంకులు ఎదురైన స్థలం వివాదం పరిష్కారమైందన్నారు. త్వరలో ఆస్పత్రి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు అవసరమైన నిధులను పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణకు ప్రతిపాదనలను అందజేసి త్వరితగతిన నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు వైద్య సేవలందిస్తున్న 104లో ఈసీజీ మిషన్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని త్వరలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బి.చినబాబు, సర్పంచ్ వాసంశెట్టి రేవతి, బండారు మల్లిబాబు,వాసంశెట్టి పెదబాబు, సీహెచ్వో రవికుమార్ పాల్గొన్నారు.

# ఆదిత్య ఫ్యాకల్టీ పారిశ్రామిక సందర్శన




**గండేపల్లి ఫిబ్రవరి 6(ప్రభాతవార్త):** ంగండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో నేషనల్ సెంటర్ ఫర్ అడిటివ్ మాన్యుఫాక్చరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగముగా విశాఖపట్నం లో వున్న భారత దేశంలో వైద్య సాంకేతిక రంగంలో అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన ప్రధాన కేంద్రం ఆంధ్రప్రదేశ్ మెడ్టెక్ జోన్ లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇన్ మెడికల్ డివైజ్ సెక్టార్ని ఆదిత్య యూనివర్సిటీ ఆచార్యులు ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రొఫెసర్లు, విద్యావేత్తలు సందర్శించారని ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ నిట్టూరి నరేష్ కుమార్ కలుసుకుని అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ సదుపాయాలు, అత్యాధునిక యంత్రాలు వాటి వైద్య-పారిశ్రామిక అనువర్తనాల పై సవివరముగా వివరించారని ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ పర్యటన అధ్యాపకుల సాంకేతిక నైపుణ్యాలు పరిశోధన సామర్థ్యాలు మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు.

# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం..

## పంచాయతీ అధికారుల సంబరం



**కడియం ,ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)** గోదావరి ఇరిగేషన్ డివిజన్ పరిధిలో గోదావరి నీరు ప్రజల దాహార్తి తీర్చడమే కాకుండా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. ధవలేశ్వరం బ్యారేజ్ దిగువన ఉన్న ప్రధాన పంట కాలువలను పలు పంచాయతీల వారు చెత్తాచెదారంతో ప్రధాన పంట కాలువను పూడ్చి వేస్తున్నారు. ఈ కెనాలలో ప్రవహించే నీరు అనేక లాకుల ద్వారా పంట పొలాలకు నీరు అందుతుంది. ఆ లాకుల వివరాలు బ్యాంకు కెనాల్ అనగా చొప్పెల్ల లాకు, కపిలేశ్వరం లాకు, కూళ్ల లాకు, మాచరపల్లి లాకు, తాళ్లరేవు లాకు ద్వారా లభించే నీరుతో ఆ పరిసర ప్రాంత రైతులు వ్యవసాయం చేస్తున్నారు. అలాగే ఈస్టర్న్ మెయిన్ కెనాల్ ద్వారా ఒక ప్రక్క కడియం లాకు, మేడపాడు లాకు, తొాసిపూడి లాకు, చింతపల్లి లాకు, కొవ్వూరు లాకు ద్వారా నీరు ప్రవహిస్తుంది. మరో ప్రక్క కడియం న్యూ లాక్, సామర్లకోట లాకు, వెంకట కృష్ణాపురం లాకు, ఇంద్రపాలెం లాకుల ద్వారా ఆయా ప్రాంతాలకు నీరు అందిస్తున్నారు. ఆలమూరులాకు, కపిలేశ్వరపురం లాకు, పసలపూడి లాకు, ఎల్ల లాకు, ముంజేరు లాకు తదితర లాకుల గుండా ప్రవహించినటువంటి నీరు సుమారు నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించవలసి ఉంటుంది. కానీ ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వలన ధవలేశ్వరం బ్యారేజ్ ఎదురుగుండానే బాయ్స్ హై స్కూల్ ఎదురుగా చెత్తాచెదారంతో కెనాల్ 8 అడుగుల మేర పూడ్చుకుపోతుంటే ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలేమీ తీసుకోవట్లేదని రైతులు వాపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా పరిధిలో నీటి సంఘం నాయకులు మరియు రైతు సంఘం నాయకులు ఇప్పటికైనా మేల్కొనకపోతే పంచాయతీ అధికారుల చెత్తాచెదారంతో మరియు ఆక్రమణదార్ల వలన రాబోయే రోజుల్లో రైతుకు నీటి సమస్యలు పెరగవచ్చు. ఇంత జరుగుతున్న, నీటిపారుదల మంత్రిత్వ శాఖ అధికారులు మరియు నాయకుల దృష్టికి వెళ్లలేదో, లేక తమ పరిధి కాదనుకున్నారో వారు కూడా ఈ కెనాల్ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవట్లేదని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఏది ఏమైనా ఆయా శాఖ మంత్రులు, నాయకులు రైతులను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు.



# జిల్లా అక్రిడేసన్ కమిటీ సమావేశం



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 6,ప్రభాతవార్త:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల సమావేశం లో తొలిదశలో 299 మంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ పాత్రికేయుల అక్రిడేషన్ కార్డులు మంజూరుకు పోలీసు విచారణ అనంతరం ఆమోదించడం జరుగుతుందని జిల్లా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అక్రిడేషన్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సభ్యులతో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన ప్రతిపాదిత జాబితా ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఖచ్చితత్వంతో రూపకల్పన చేసింది లేనిది పరిశీలించారు. కమిటీ సభ్యులతో జాబితాపై ఏమైనా సందేహాలు ఉన్నాయా అన్న కోణంలో ఆరా తీశారు. వారి అభిప్రాయం మేరకు విచారణ అనంతరం జాబితాను ఆమోదించి ,అక్రిడిటేషన్ గుర్తింపు కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కన్వీనర్ డిఐ పిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గా రావు దొర, కమిటీ సభ్యులు చొల్లంగి అప్పా జీ ,ప్రసాద్,ఆచంట వెంకట్,సమయమంతుల హరి బాబు,కాకిలేటి సూరిబాబు,సురేష్ తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించాలి..



**అమలాపురం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త.** అమలాపురం ఏపిజిఇఏ కార్యాలయంలో అమలాపురం జిల్లా అధ్యక్షులు బాపూజీ ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పి.రామచంద్రరావు ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షులు గిరిప్రసాద్ వర్మ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. విజయనగరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొల్లి పైడిరాజు పరిశీలకుడిగా హాజరయ్యారు. పెన్షనర్స్ ఎదురుకుంటున్న ఇబ్బందులపై చర్చించడం జరిగింది. పెన్షనర్స్ కు రావలసిన ఏరియర్స్ డిఏ బకాయిలు,గ్రాడ్యుటి, సరెండర్ లీవ్, కమ్యూటీషన్,గత పి ఆర్ సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బకాయి పడిన నాలుగు డిఏలు విడుదల చేయాలని,కొత్త పిఆర్సి కమిషనర్ గా హైకోర్టు జడ్జి ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కమ్యుటేషన్ రికవరీ15 సంవత్సరాలకు బదులుగా 10 సంవత్సరాల 8 నెలల మాత్రమే రికవరీ చేయాలని కోరారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ నియమించాలని డిమాండ్ చేశారు.